RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే
దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 180
ఆదివారం, జూన్ 14, 2026 , పేజీలు - 4 వెల : 2/-

బంధాలు ఎప్పుడూ
బలమైనవే..
"స్వార్థలే" వాటిని
బలహీనపరుస్తూ ఉంటాయి.

# భారీ వర్ష సూచన..

## హై అలర్ట్ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 13: రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ



ముందస్తుగానే అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు.శాఖల మధ్య సమన్వయం అవసరంఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్ హైడ్రావిద్యుత్ శాఖవాటర్ బోర్డ్ సహా ఇతర అన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ఈ క్రమంలోనే చీఫ్ సెక్రటరీ డీజీపీ స్పెషల్ సీఎస్‌లతో పాటు నగరానికి చెందిన సీనియర్ అధికారులందరితో యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటం, విద్యుత్ దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

## ప్రధాని మోదీ భద్రతపై ఆందోళన!

### ఒకే ఒక్క లేఖతో దేశవ్యాప్తంగా వైరల్



న్యూఢిల్లీ:ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న తీవ్ర అస్థిరత, చమురు సంక్షోభాలు, ఇరాన్–ఇజ్రాయెల్ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో.. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ నగరానికి చెందిన అశుతోష్ యాదవ్ అనే విద్యార్థి ప్రధాని నరేంద్ర మోదీకి ఒక లేఖ రాశారు. ఈ కఠిన సమయాల్లో దేశ భద్రత, ప్రధాని నాయకత్వంపై దేశ యువతకు ఉన్న అచంచలమైన విశ్వాసాన్ని ఆయన ఈ లేఖ ద్వారా చాటిచెప్పారు. దేశ ప్రజలు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులనైనా సంతోషంగా భరించడానికి సిద్ధంగా ఉన్నారని, కానీ ప్రధానమంత్రి వ్యక్తిగత భద్రత విషయంలో ఎలాంటి కోతలు విధించడాన్ని, రాజీ పడడాన్ని తాము అస్సలు అంగీకరించబోమని అశుతోష్ స్పష్టం చేశారు.అంతర్జాతీయ యుద్ధ వాతావరణం వల్ల గ్లోబల్ సప్లై చైన్ దెబ్బతిన్నప్పటికీ.. ప్రధాని మోదీ ఇచ్చిన 'స్వయం సమృద్ధి' (ఆత్మనిర్భర్) పిలుపు కోట్లాది మందిలో కొత్త ఆశలు నింపిందని అశుతోష్ పేర్కొన్నారు. దేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలపై అనవసరమైన భారం పడకుండా ఉండేందుకు.. విదేశాల నుంచి వచ్చే విలాసవంతమైన, అనవసరమైన వస్తువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని తమ కుటుంబం నిర్ణయించుకుందని ఆయన సగర్వంగా రాశారు.ప్రధాని మోదీ తన సొంత భద్రతా ఏర్పాట్ల కోసం అవుతున్న ప్రభుత్వ ఖర్చులను తగ్గించుకోవాలని యోచిస్తున్నట్లు వచ్చిన నివేదికలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ గారి నిరాడంబరత గొప్పదే అయినప్పటికీ, దేశ సంక్షేమం దృష్ట్యా ఆయన భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

## రాహుల్ గాంధీని కలిశాక మంత్రివర్గ విస్తరణపై

### సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు!



హైదరాబాద్, జూన్ 13 :తెలంగాణ రాజకీయాల్లో త్వరలో మంత్రి వర్గ విస్తరణ జరగబోతుంది అన్న వార్త రాజకీయవర్గాలలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన సందర్భంగా మీడియాతో మంత్రివర్గ విస్తరణకు సంబంధించి అడిగిన ప్రశ్నలకు మాట్లాడుతూ ఈ విషయంపై తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు అందరూ మంత్రి పదవికి అర్హులేనని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, అయితే మంత్రివర్గంలో స్థానాలు చాలా పరిమితంగా ఉన్నాయని గుర్తు చేశారు.మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డిరాజ్యాంగం ప్రకారం తెలంగాణలో మంత్రుల సంఖ్య 17 మాత్రమే ఉండాలని, దీనిని దాటి విస్తరించడం సాధ్యం కాదని వివరించారు. కేవలం రెండు ఖాళీలు మాత్రమే ఉన్న నేపథ్యంలో ఎంపిక ప్రక్రియలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ ప్రాతినిధ్యం, పార్టీలో సీనియారిటీ, నిబద్ధత వంటి అనేక కారకాలు పరిశీలించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

## ఎన్నికల్లో పొత్తుల పై తేల్చేసిన కేటీఆర్,

# మారుతున్న లెక్కలు...!!

హైదరాబాద్, జూన్ 13 :తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ప్రధాన పార్టీలు కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. కాంగ్రెస్ 2034 వరకు అధికారంలో ఉంటుందని సీఎం రేవంత్ ధీమాగా చెబుతున్నారు. తమ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ భరోసాగా ఉంది. బీజేపీ అధికారం దక్కించుకు టుం దని కమలం పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఇదే సమయంలో పొత్తుల లెక్కలు ఆసక్తి కరంగా మారుతున్నాయి.తెలంగాణలో తమకు ఎవరితో పొత్తులు ఉండవని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేసారు. అటు పవన్ తెలంగాణలో ఎన్నికల బరిలో నిలుస్తామని ప్రకటించారు. తొలుత గ్రేటర్ పరిధిలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ



సమయంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నికల్లో పొత్తుల పైన కీలక వ్యాఖ్యలు చేసారు. మీనాక్షి నటరాజన్ పైన జరిగిన కుట్ర వెనుక ఎవరి హస్తం ఉందో అందరికీ తెలుసని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మీనాక్షి అంటే గిట్టనివారే ఈ పనిచేశారని, వారెవరో తెలంగాణ ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అంటేనే కంపు పార్టీ అని, ద్రోహుల పార్టీ వ్యవహారంలోకి తమను ఎందుకు లాగుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'వచ్చే ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోం. ఒంటరిగానే పోటీ చేస్తాం. ఘన విజయం సాధిస్తాం. ఒంటరి పోరాటమే కలిసొచ్చింది. భవిష్య త్తులోనూ అదే పరిస్థితి ఉంటుంది' అని కేటీఆర్ స్పష్టంచేశారు. పాలనలో, హామీలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్‌కు దారుణ పరాభవం తప్పదని పేర్కొన్నారు.

## మోదీకి హగ్, పినరయికి దూరం..

### రాహుల్ వైఖరిని నిలదీసిన సీపీఎం



న్యూఢిల్లీ: నాలుగు రాష్ట్రాల ఎన్నికల అనంతరం ఇటీవల 'ఇండియా' కూటమి సమావేశమై ఐక్యతారాగం ఆలపించినప్పటికీ కూటమిలో అభిప్రాయ భేదాలు ఇంకా తొలిగినట్టు కనిపించడం లేదు. కేరళలో లెఫ్ట్ పార్టీ పట్ల అనుసరిస్తున్న వైఖరిపై కాంగ్రెస్ అధినాయకత్వాన్ని సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబి శనివారంనాడు బాహాటంగా ప్రశ్నించారు. కేరళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సీపీఎం సారథ్యంలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ బీజేపీతో రహస్య అవగాహన కుదుర్చుకుందంటూ రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే సహా పలువురు కాంగ్రెస్ నేతలు పదేపదే ఆరోపణలు చేశారని అన్నారు.కేరళలో రాజకీయ విభేదాలున్న కారణంగానే పినరయి విజయన్‌ను తాను హగ్ చేసుకోలేదంటూ రాహుల్ గాంధీ ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఎంఏ బేబీ తప్పుపట్టారు. రాజకీయ ప్రత్యర్థులైనప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రాహుల్ గాంధీ పార్లమెంటులో హగ్ చేసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. మోదీని ఆలింగనం చేసుకోవడంలో రాహుల్‌కు ఎలాంటి ఇబ్బందీ ప్రశ్నించారు.

## వీబీజీ రాంజీ స్కీంపై కేంద్రానికి

# వ్యతిరేకంగా లేఖ రాస్తాం

: మంత్రి సీతక్క


హైదరాబాద్, జూన్ 13 : కేంద్రం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తలపెట్టిన వీబీజీ రాంజీ స్కీం పట్ల నిరసన తెలపాలని తమ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తమ నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసామని తెలిపారు. వీబీజీ రాంజీ స్కీంను వ్యతిరేకిస్తూ ఇప్పటికే అసెంబ్లీలో తీర్మాణం చేశామని ప్రస్తావించారు. ఈ లేఖలో పొందుపర్చాల్సిన అంశాలపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్, కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్



శ్రీలక్ష్మీ, జాయింట్ కమిషనర్ నరసింహులు, ఇతర అధికారులతో ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క ఈరోజు (శనివారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీకి అవసరమైన నిధుల్లో కనీసం 60 శాతం నిధులు కేంద్రం నుంచి రావాలన్నా నూతన స్కీంను అమలు చేయక తప్పదని అధికారులు సూచించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు నూతన పథకం అమలుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నాయని అధికారులు తెలిపారు.కేబినెట్‌లో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం..ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో నూతన పథకంపై అవలంభిస్తున్న విధానంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. నూతన పథకం అమలుపై కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

## సింగపూర్‌కు సీఎం చంద్రబాబు, కీలక నిర్ణయాలు..!!

సింగపూర్:ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లనున్నారు. 15, 16వ తేదీల్లో రెండు రోజుల పాటు సింగపూర్ లో పర్యటించనున్నారు. 2026 సీఐఐ పెట్టబడుల సన్నాహక రోడ్ షోలో పాల్గొననున్న చంద్రబాబు.. సింగపూర్ ప్రధాని, మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సీఎం బృం దంతో వరుసగా భేటీ కానున్నారు. ప్రధా నంగా అమరావతిలో భవిష్యత్ ప్రణాళికలు.. పెట్టబడులే లక్ష్యంగా ఈ పర్యటన కొనసాగనుంది.ము ఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటించనున్నారు. 14 తేదీ ఉదయం 11.35 గంటలకు బెంగళూర్ నుంచి సీఎం సింగపూర్ బయల్దేరి వెళ్లనున్నారు. సింగ పూర్ చేరుకున్న అనంతరం 15వ తేదీన సింగపూర్ కాలమానం ప్రకారం ఉదయం 10.30 గంటలకు ఆ దేశంలోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో మొదటగా సీఎం సమావేశం అవుతారు.




పర్యటనలో తొలిరోజు స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో జరిగే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు సీఎం హాజరవుతారు. అనంతరం యూఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రాస్ బాచ్ తో విందు సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. సింగపూర్ సీనియర్ మంత్రి లో యెన్ లింగ్‌తో సమావేశం అవుతారు. తర్వాత గూగుల్ క్లౌడ్ ఏపీఏపీ అధ్యక్షుడు కరణ్ భజ్వా, జీఐసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ అడ్వైజర్ లిమ్ సియాంగ్ గౌన్‌తో చర్చిస్తారు. వైసీహెచ్ లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రాబర్ట్ యాప్‌తోనూ, నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ టాన్ యెంగ్ చెయ్‌తో భేటీ అవుతారు. ఈ పర్యటనలో సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్‌తోనూ పలు అంశాలపై చర్చిస్తారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తోనూ భేటీ అవుతారు. సీఐఐ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందంతోనూ సమావేశం అవుతారు. హోం మంత్రి కె షణ్ముగమ్, మానవ వనరుల శాఖ మంత్రి టాన్ సీ లెంగ్‌తో చివరిగా భేటీ అవుతారు. రెండవ రోజు పర్యటనలో భాగంగా 16వ తేదీ ఉదయం కాకతీయ కల్చరల్ ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు.

## ఏ పనికైనా ఒక పద్ధతి ఉంటుంది..

### రోడ్లపై దయచేసి ఇలా చేయకండి: సజ్జనార్



హైదరాబాద్, జూన్ 13 :రోడ్డుపై బైక్ నడుపుతూ పెట్రోల్ ట్యాంకుపై ల్యాప్‌టాప్ పెట్టుకుని ఆఫీస్ పనులు చక్కబెడుతున్న ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ ప్రమా దకరమైన వర్క్ ఫ్రమ్ బైక్ వెర్రితనంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఎక్స్ ట్విట్టర్ వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ ఒత్తిళ్లు ఎన్ని ఉన్నప్పటికీ ఇలా ప్రాణాలను పణంగా పెట్టడం బాధ్యతారాహిత్యమని, కడుపు నింపుకోవడానికి చేసే ఉద్యోగం ప్రాణాలు తీసేలా ఉండకూడదని ఆయన హితవు పలికారు.సాఫ్ట్‌వేర్ రంగంలో వర్క్ ఫ్రమ్ హోమ్, వర్క్ ఫ్రమ్ ఎనీవేర్ అనే మాటలు మనం వినే ఉంటాం. కానీ హైదరాబాద్ ఐటీ కారిడార్ పరిధిలో ఓ వ్యక్తి ఏకంగా వర్క్ ఫ్రమ్ బైక్ అంటూ నడిరోడ్డుపై ప్రాణాంతక విన్యాసానికి తెరలేపాడు. బైక్ నడుపుతూ.. దానికి ముందు భాగంలో ల్యాప్‌టాప్‌ను అమర్చుకుని, రోడ్డుపై వెళ్తూనే ఆఫీస్ పనులు, కోడింగ్ చేసుకుంటూ వెళ్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. లైకులు, వ్యూస్ కోసమో లేదా ఆఫీస్ మండిపడ్డారు.

# లక్డారం దళిత రైతులకు న్యాయం చేయండి

**- నోటీసులు, పరిహారం లేకుండా భూసేకరణ అన్యాయం**

**- అధికారుల తీరుపై మండిపడ్డ మెట్టు శ్రీధర్**






**పటాన్‌చెరు, జూన్ 13:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని లక్డారం గ్రామ పరిధిలోని సర్వే నెం. 498లో దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న దళిత రైతుల భూములను, ఎటువంటి ముందస్తు నోటీసులు లేదా పరిహారం లేకుండా స్వాధీనం చేసుకోవడం దారుణమని నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన లక్డారం గ్రామంలోని ఆ భూములను సందర్శించి, బాధిత రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**మానవతా దృక్పథంతో వ్యవహరించాలి:**

ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ.. గత 40 ఏళ్లుగా పేద దళిత రైతులు ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. అభివృద్ధి పనుల పేరిట పేదల పొట్టకొట్టడం సరికాదని, ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ బాధ్యత:**ఎస్టీపీ ఏర్పాటును తాము వ్యతిరేకించడం లేదని, అయితే భూములు కోల్పోతున్న రైతులకు చట్టబద్ధంగా తగిన పరిహారం చెల్లించడం లేదా ప్రత్యామ్నాయ భూములను చూపడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. వెంటనే అధికారులు బాధిత రైతులతో చర్చలు జరిపి, న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని కోరారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం తమ సంస్థలు అండగా ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీకాంత్, వీరేషం, నాగరాజు, గ్రామ పెద్దలు, బాధిత రైతులు మరియు యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గొల్ల ప్రభు



**చేగుంట జూన్ 13మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం చేగుంట గ్రామానికి చెందిన గొల్ల ప్రభు మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుని గా నియమకం బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, బీసీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్ అరుణ్ కుమార్,పి.జాతీయ ఉపాధ్యక్షుడు పి మనోజ్ కుమార్ గౌడ్,
టి.కిషోర్ బీసీ జాతీయ యువజన విభాగం అధ్యక్షుడుఎం.రమేష్ కుమార్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ లలితయాదవ్,బీసీ కన్వీనర్ మేకల రాములుయాదవ్, బీసీజాయింట్ యాక్షన్ కన్వీనర్వంశీ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేతుల మీదు గా హైదరాబాదులో బీసీ భవన్ నందు ఎన్నిక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ బీసీల హక్కుల పరిరక్షణ సంక్షేమం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ఓడిఎఫ్ కాలనీలో యజమానుల అక్రమ కట్టడాల పర్వం.. పట్టించుకోని జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు!

**అమీన్‌పూర్, జూన్ 13:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని ఓడిఎఫ్ కాలనీలో అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. అనుమతులు ఒకలా ఉంటే, నిర్మాణాలు మరోలా సాగుతున్నాయి. ఇక్కడ బిల్డర్లతో పనిలేకుండా, నేరుగా ఇంటి యజమానులే నిబంధనలను తుంగలో తొక్కుతూ తమకు నచ్చినట్లుగా అంతస్తులను పెంచుకుంటూ పోతున్నారు.

**అనుమతులకు భిన్నంగా నిర్మాణాలు:**

స్థానిక యజమానులు కేవలం భూతలం మరియు ఒక అంతస్తు (జి+2) అనుమతులు తీసుకుని, ఆపై అదనపు అంతస్తులను నిర్మిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా, నిబంధనలకు విరుద్ధంగా 'పెంట హౌస్'ల నిర్మాణాలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఒకరికి ఒక న్యాయం, మరొకరికి మరొక న్యాయం అన్నట్లుగా ఓడిఎఫ్ కాలనీలో యజమానుల అక్రమ కట్టడాలు సాగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.

**ప్రమాదకరంగా సెట్ బ్యాక్స్:**

కనీసం 'సెట్ బ్యాక్స్' కూడా వదలకుండా, గాలి, వెలుతురు రాకుండా అడ్డగోలుగా కడుతున్న నిర్మాణాలతో భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. యజమానుల ఇలాంటి అక్రమ కట్టడాలను చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక ఉన్న మతలబు ఏంటని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

**స్థానికుల డిమాండ్:**

నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా నిర్మాణాలు





చేపడుతున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా నగర పాలక సంస్థ అధికారులు స్పందించి, ఓడిఎఫ్ కాలనీలో జరుగుతున్న ఈ




అక్రమ నిర్మాణాలను అరికట్టి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చేగుంట చీకటిలో బృందావన్ టౌన్షిప్

**- నిర్లక్ష్యం చేస్తున్న విద్యుత్ సిబ్బంది**





**చేగుంట జూన్ 13 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండల కేంద్రంలో బృందావన్ టౌన్షిప్ కరెంటు సమస్యలు నిర్లక్ష్యం చేస్తున్న విద్యుత్ సిబ్బంది టౌన్షిప్ లో ఉన్న ప్రజలు మాట్లాడుతూ చేగుంట మండల లో చేగుంట కి కొంచెం దూరంలో బృందావన్ టౌన్షిప్ ఉంటది విద్యుత్ సిబ్బంది మాకు ఏ ప్రాబ్లం వచ్చినా ఫోన్ చేసినా లిఫ్ట్ చేయరు ట్రాన్స్ఫార్మర్ ప్రాబ్లం ఉన్న పట్టించుకోరు లూస్ గా వైర్లను సరి చేయరు ఏఈ ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయరు విద్యుత్ సిబ్బంది మాతో నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు పవర్ సప్లై కరెక్ట్ లేకపోవడం వల్ల ఇంట్లో ఉన్న ఫ్యాన్లు ఫ్రిజ్ లు లైట్స్ కాలిపోతున్నాయి. అధికారులు స్పందించి మాకు కరెంటు ఉండే విధంగా చూడగలరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# రైతుల 20 ఏళ్ల మురుగునీటి కష్టాలకు విముక్తి చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ

**- చేగుంటలో డ్రైనేజీ కాల్వ పనులను ప్రారంభిస్తామని ఉపసర్పంచ్ రఫీ హామీ**

**- రైతుల మురుగునీటి కష్టాలకు విముక్తి ఉపసర్పంచ్ రఫీ**




**?చేగుంట జూన్ 13 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండల కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా రైతులను వేధిస్తున్న డ్రైనేజీ మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ శనివారం కీలక చొరవ తీసుకున్నారు. రైల్వే స్టేషన్, మండల ఆఫీస్ పరిసరాల నుండి వస్తున్న మురుగునీరంతా వడియారం చెరువు పానాది వరకు ప్రవహిస్తూ, సుమారు 80 ఎకరాల పంట పొలాల్లోకి చేరుతుండటంతో పొలాలు బురదమయంగా మారి సాగుకు దూరమయ్యాయని రైతులు పూలబోయిన నాగరాజు, పూలబోయిన ముత్యాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల గ్రామసభలో అదనపు కలెక్టర్ గారికి రైతులు తమ బాధలను విన్నవించగా, ఆయన ఆదేశాల మేరకు ఉపసర్పంచ్ రఫీ స్వయంగా క్షేత్రస్థాయికి చేరుకుని పొలాలను పరిశీలించారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఉపాధి హామీ పథకం జేసీబీ ల సహాయంతో త్వరలోనే నడి కాల్వ (మోరీ) నిర్మాణ పనులను ప్రారంభిస్తామని రఫీ స్పష్టం చేశారు. కాగా, ఈ కాల్వ తవ్వకానికి ఎంత స్థలం అవసరమైతే అంత స్థలాన్ని తాము ఉచితంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని రైతు పూలబోయిన ముత్యాలు ప్రకటించారు. తమ పొలాలు మళ్లీ సాగుకు అనుకూలంగా మారేలా పాలకవర్గమంతా తోడ్పాటు అందించాలని రైతులు కోరగా, పనులు వేగంగా పూర్తయ్యేందుకు రైతులందరూ సహకరించాలని ఉపసర్పంచ్ రఫీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, పులబోయిన ముత్యాలు, పులబోయిన నాగరాజు, గడ్డమీది పోశాద్రి, గడ్డమీది దేవేందర్, పెద్ద ముత్యాలు,వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.



# బీసీల వాటా బీసీలకు దక్కే వరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి




**వరంగల్, జూన్ 13**
సకల రంగాల్లో బీసీల వాటా బీసీలకు దక్కే వరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. వరంగల్ శివనగర్‌లోని తమ్మెర భవన్‌లో నిర్వహించిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభలు, బడ్జెట్‌లో వాటా కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేసి చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కుల జనగణనతో పాటు బీసీలకు రాజకీయ, సామాజిక న్యాయం కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ జూలై 15లోపు మండల కమిటీలను ఏర్పాటు చేసి, ఆగస్టు 23, 24 తేదీల్లో నర్సంపేటలో జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సీపీఐ నాయకులు షేక్ బాష్మియా, పనాస ప్రసాద్ తదితరులు బీసీ హక్కుల సాధన ఉద్యమాలకు తమ మద్దతు ప్రకటించారు. సమావేశంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 12 ఏళ్ల మోదీ ప్రభుత్వ పాలన

**-- అభివృద్ధి, సంక్షేమానికి స్వర్ణయుగం**




**హనుమకొండ, జూన్ 13**
ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో హంటర్ రోడ్‌లోని వేదా బ్యాంక్వెట్ హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మోదీ ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ఆర్థిక రంగాల్లో దేశం గణనీయమైన పురోగతి సాధించిందని నాయకులు పేర్కొన్నారు. వికసిత భారత్--2047 లక్ష్య సాధన దిశగా దేశం ముందుకు సాగుతోందన్నారు. డిజిటల్ ఇండియా, స్టార్టప్‌లు, మహిళా సాధికారత, వ్యవసాయం, రక్షణ, రైల్వేలు, జాతీయ రహదారుల అభివృద్ధి వంటి రంగాల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాకు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం వంటి కీలక ప్రాజెక్టులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఆర్డర్ ఇస్తే చాలు నేరుగా ఇంటి తలుపు తడుతున్న డ్రగ్స్



**హైదరాబాద్ :** ఒకప్పుడు మత్తు పదార్థాలు దొరకాలంటే ఎవరికీ తెలియకుండా రహస్య ప్రదేశాల్లో చీకటి వ్యాపారం సాగేది. కొనేవాడు, అమ్మేవాడు నేరుగా కలుసుకుంటేనే ఆ నెట్‌వర్క్ నడిచేది. కానీ ఇప్పుడు సీన్ మారింది. టెక్నాలజీని వాడుకుంటూ మత్తు వ్యాపారులు వేస్తున్న ఎత్తుగడలు చూసి అటు ఇంటెలిజెన్స్ వర్గాలు, ఇటు పోలీసులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. అసలు పేరు లేదు. అడ్రస్ లేదు. కేవలం ఒకే ఒక్క క్లిక్‌తో ఆర్డర్ ఇస్తే చాలు నేరుగా ఇంటి తలుపు తడుతున్నాయి. ఈ స్మార్ట్ డ్రగ్ నెట్‌వర్క్ వెనుక ఉన్న ఆ అంతర్జాతీయ కింగ్‌పిన్స్ ఎవరు? హైదరాబాద్? నగరంలో బైకులు, కార్లు కాదు ఏకంగా అగ్రిగేటర్ సర్వీసులను వాడుకుంటూ సాగిస్తున్నారు.గుట్టుచప్పుడు కాకుండా దందా? : మాదకద్రవ్యాల రవాణా కోసం విక్రేతలు సరికొత్తగా అప్డేట్ అయ్యారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి టెక్నాలజీని ఆయుధంగా చేసుకుంటున్నారు. క్రయవిక్రేతల పేర్లు బయటపడకుండా ఉండేందుకు డార్క్ వెబ్ వేదికగా ఈ దందా నడిపిస్తున్నారు. కొనుగోలుదారులు డార్క్ వెబ్‌లో తప్పుడు పేరు, తప్పుడు చిరునామా ఇస్తూ కేవలం ఫోన్ నెంబర్ మాత్రం అసలైంది ఇస్తున్నారు. పార్సిల్ బుక్ అవ్వగానే వచ్చే బుకింగ్ నెంబర్ ఆధారంగా అది ఎక్కడికి వచ్చిందో ట్రాక్ చేస్తూ కస్టమర్లే నేరుగా కొరియర్ కార్యాలయానికి వెళ్లి సరుకును గుట్టుచప్పుడు కాకుండా తెచ్చేసుకుంటున్నారు.కొరియర్ సంస్థల ద్వారా : ఇక హైదరాబాద్? నగరంలో గంజాయి చాక్లెట్లను ఏకంగా ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా విక్రయిస్తుండటం కలకలం రేపుతోంది. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే చాలు హోమ్ డెలివరీ సర్వీస్?లాగా ఇంటికే సరఫరా చేస్తున్నారు. నగరంలో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి డ్రగ్స్ సరఫరా చేయడానికి సొంత బైకులు, కార్లను వాడితే దొరికిపోతామని, ఇప్పుడు ఏకంగా ఓలా, ఉబెర్, రాపిడో వంటి అగ్రిగేటర్ సర్వీసులను, యాప్ బేస్డ్ డెలివరీ బాయ్స్‌ను వాడుకుంటూ ఖాకీల కళ్లు గప్పుతున్నారు. నెదర్లాండ్స్, బెల్జియం, ఫ్రాన్స్ వంటి దేశాల నుంచి అంతర్జాతీయ కొరియర్ సంస్థల ద్వారా ఈ మత్తు పదార్థాలు నగరానికి వస్తున్నట్లు ఈగల్ అధికారులు గుర్తించారు.కింగ్‌పిన్స్ ఖాతాల్లో జమ చేయడం వంటి పక్కా స్కెచ్‌తో హవాలా దందాను నడిపిస్తున్నారు. ఈ అంతర్జాతీయ డ్రగ్ మాఫియాకు చెక్ పెట్టాలంటే పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని నిపుణులు చెబుతున్నారు.సరికొత్త అస్త్రాలు సిద్ధం : ఆన్‌లైన్ మాయాజాలంతో యువతను నిర్వీర్యం చేస్తున్న ఈ అంతర్జాతీయ డ్రగ్ మాఫియా నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పెకలించేందుకు పోలీస్ యంత్రాంగం సరికొత్త అస్త్రాలను సిద్ధం చేస్తోంది.

# ఓటర్ల జాబితా సవరణలో కాంగ్రెస్ అప్రమత్తం

**ప్రతి బూత్‌లో అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం**

**- బూత్ స్థాయి ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ శిబిరం**

**- ఓటర్ల జాబితాలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**- ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర కీలకం**







**( స్పెషల్ కరస్పాండెంట్)షాద్‌నగర్,జూన్,13,మెదక్ టుడే న్యూస్,**
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) ప్రత్యేక అవగాహన శిక్షణ శిబిరాన్ని నిర్వహించింది.ఓటర్ల జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదయ్యేలా చూడటంతో పాటు, అర్హులైన ఓటర్ల హక్కులను పరిరక్షించడంపై ఈ శిక్షణలో విస్తృతంగా చర్చించారు.

**ఓటర్ల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి**
ఈ కార్యక్రమంలో పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రతి ఇంటిని సంప్రదించి అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు.

**యువత, మహిళల నమోదు పై ప్రత్యేక దృష్టి**
యువత, మహిళలు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన అర్హులందరూ ఓటర్ల జాబితాలో చోటు పొందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. కొత్తగా అర్హత పొందిన ఓటర్లను గుర్తించి నమోదు చేయడం ప్రతి బీఎల్ఏ బాధ్యత అని పేర్కొన్నారు.

**తొలగింపులపై అప్రమత్తంగా ఉండాలి**
ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు ప్రతిపాదనలను జాగ్రత్తగా పరిశీలించాలని, నిజమైన ఓటరు పేరు అనవసరంగా తొలగించబడకుండా తగిన అభ్యంతరాలు నమోదు చేయాలని సూచించారు.ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని బీఎల్ఏలకు సూచించారు.

**ప్రజాస్వామ్య బలోపేతానికి కాంగ్రెస్ కట్టుబాటు**
డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి యోగీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటర్ల జాబితా ఖచ్చితత్వం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు**
ఈ శిక్షణ శిబిరంలో రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షురాలు జ్యోత్స్న చౌదరి, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన పలు అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు.

# నిమ్స్ అభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్ష

**- నూతన డైరెక్టర్ డా. రాహుల్ దేవ్ రాజ్‌కు శుభాకాంక్షలు**





**(స్పెషల్ కరస్పాండెంట్)హైదరాబాద్,జూన్,13,మెదక్ టుడే న్యూస్:**
రాష్ట్రంలోని ప్రముఖ వైద్య సంస్థ నిమ్స్ (నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) నూతన డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డా. రాహుల్ దేవ్ రాజ్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిమ్స్ ఆసుపత్రి రాష్ట్ర ప్రజలకు అత్యంత విశ్వసనీయ వైద్య సేవలు అందిస్తున్న సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందించడంలో నిమ్స్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.డా. రాహుల్ దేవ్ రాజ్ సారథ్యంలో నిమ్స్ మరింత ఆధునిక వైద్య సదుపాయాలతో అభివృద్ధి చెందడంతో పాటు, రోగులకు వేగవంతమైన మరియు సమర్థవంతమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిమ్స్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో ఎన్. రాజు, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# ఆరు ఏళ్లుగా నరకప్రాయం.. కృష్ణ బృందావన్ కాలనీ మార్గంలో రోడ్లేవి?

**- శాశ్వత పరిష్కారం కోసం కాలనీవాసుల వేడుకోలు.. స్పందించని అధికారులు!**







**అమీన్‌పూర్, జూన్ 13: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని బంధం కొమ్ము నుండి కృష్ణ బృందావన్ కాలనీ, శ్రీధామ్ హిల్స్, హిల్ టాప్, త్రిపుర కాలనీలకు వెళ్లే రహదారి పరిస్థితి గత ఆరు సంవత్సరాలుగా అత్యంత అధ్వాన్నంగా మారింది. అప్పట్లో ఉన్న మున్సిపాలిటీ నుండి నేటి జీహెచ్ఎంసీ వరకు పాలన మారినా, కాలనీవాసుల కష్టాలు మాత్రం తీరడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు, ఈ ప్రాంతం జలమయమై చిన్నపాటి చెరువును తలపిస్తోంది.

**5 వేల మంది జనాభా.. 15అపార్ట్‌మెంట్లు.అయినా నిర్లక్ష్యమేనా?**
ఈ కాలనీల పరిధిలో సుమారు 5 వేల మందికి పైగా నివాసితులు ఉన్నారు. దాదాపు 15కు పైగా అపార్ట్‌మెంట్లు ఉన్నప్పటికీ, ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏళ్ల తరబడి రోడ్ల సమస్య అపరిష్కృతంగానే ఉంది.

**సరైన రహదారి లేక కాలనీవాసుల నిత్య నరకం:**
ప్రమాదకర ప్రయాణం: సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకలు సాగించాలంటేనే భయపడుతున్నారు. ఇప్పటికే అనేకసార్లు జారిపడి గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు.
స్కూల్ బస్సుల తిరస్కరణ: రహదారి పరిస్థితి దారుణంగా ఉండటంతో పాఠశాల బస్సులు కాలనీ లోపలికి రావడానికి ఇబ్బంది పడుతున్నాయి. దీనివల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రతిరోజూ అసౌకర్యానికి గురవుతున్నారు.రవాణా కష్టాలు: రహదారి గుంతలమయంగా ఉండటంతో ప్రైవేట్ క్యాబ్ సర్వీసులు, ఆటోలు కూడా రైడ్‌లను తిరస్కరిస్తున్నాయి. అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా రావడానికి ఇబ్బంది పడే పరిస్థితి ఉందని వాపోతున్నారు.వర్షాకాలంలో దుర్భరం: వర్షాకాలం వచ్చిందంటే చాలు, రోడ్లు మొత్తం బురదమయమై నరకప్రాయంగా మారుతున్నాయి.

**శాశ్వత పరిష్కారం చూపండి.. రోడ్లు వేయండి!**
“రోడ్లు శాంక్షన్ అయ్యాయని అధికారులు చెబుతున్నా, పనులు ఎందుకు మొదలుపెట్టడం లేదు?” అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ఆరు సంవత్సరాలుగా పడుతున్న ఈ ఇబ్బందుల నుండి తమకు విముక్తి కల్పించాలని, శాశ్వత పరిష్కారం చూపి తక్షణమే రహదారి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కృష్ణ బృందావన్ కాలనీవాసులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని, తక్షణమే స్పందించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ.. ఫైన్ విధించిన న్యాయస్థానం

**హైదరాబాద్ :** చెరువుల సంరక్షణ, అక్రమ కట్టడాల కూల్చివేతలతో హాట్ టాఫిక్‌గా మారిన హైడ్రాకు ఈసారి న్యాయస్థానంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడం, గడువులోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడంపై ఉన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. హైదరాబాద్ వెంగళరావునగర్‌లో సర్వే నం.45లోని రెండెకరాల వివాదాస్పద భూమికి సంబంధించి కౌంటర్లు దాఖలు చేయాలన్న ఆదేశాలు అమలు చేయని కారణంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు రూ.50 వేల జరిమానా విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పెనాల్టీ మొత్తాన్ని ప్రధాన న్యాయమూర్తి సహాయ నిధికి చెల్లించిన తరువాతే వారి కౌంటర్లను రికార్డుల్లోకి స్వీకరించాలని హైకోర్టు రిజిస్ట్రీని స్పష్టంగా ఆదేశించింది. ఈ వివాదానికి సంబంధించిన వివరాల్లోకి వెళితే.. వెంగళరావునగర్‌లోని సర్వే నం.45 పరిధిలోని భూమిపై గతంలోనే స్టేటస్ కో కొనసాగించాలంటూ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయితే ఈ ఆదేశాలు అమలులో ఉన్నప్పటికీ మార్చి






18న హైడ్రా బృందాలు అక్కడికి చేరుకుని కాంపౌండ్ వాల్‌ను కూల్చివేయడమే కాకుండా.. అది హైడ్రా పరిధిలోని భూమి అంటూ బోర్డులు ఏర్పాటు చేశాయి. కోర్టు ఆదేశాల ఉల్లంఘనను సవాలు చేస్తూ బాధితుడు మహమ్మద్ షఫహతుల్లా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనికి సంబంధించి గతంలో వేర్వేరుగా దాఖలైన పిటిషన్‌లపై విచారణ జరిపిన జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్.. ఆరోపణలపై పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని హైడ్రాను ఆదేశించారు. అయినప్పటికీ హైడ్రా స్పందించకపోవడంతో గత ఏప్రిల్ 8న చివరిగా మరో అవకాశం ఇచ్చారు. తదుపరి విచారణ నాటికి కౌంటర్లు వేయకపోతే హైడ్రా కమిషనర్ వ్యక్తిగతంగా కోర్టుకునాటికి కౌంటర్లు వేయకపోతే హైడ్రా కమిషనర్ హాజరుకావాల్సి ఉంటుందని కూడా అప్పట్లో హెచ్చరించారు. ఇటీవల ఈ అంశం మళ్లీ న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ వద్దకు విచారణకు వచ్చింది. ఈసారి కూడా హైడ్రా తరఫున సరైన సమాధానం రాకపోవడంపై న్యాయమూర్తి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, హైడ్రా తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ తాము ఇప్పటికే కౌంటర్లు దాఖలు చేశామని.. అవి ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయని కోర్టుకు వివరించారు. దీనిపై న్యాయమూర్తి స్వయంగా పరిశీలించగా.. హైడ్రా దాఖలు చేసిన కౌంటర్లలో అనేక లోపాలు ఉండటం వల్ల, సాంకేతిక కారణాలతో రిజిస్ట్రీ వాటిని ముందే తిరస్కరించిందని తేలింది. న్యాయస్థానం ఇచ్చిన గడువులను, హెచ్చరికలను నిర్లక్ష్యం చేయడం సమర్థనీయం కాదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. దీంతో ఈ పిటిషన్‌లపై తుది విచారణను ఈ నెల 15కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో హైడ్రా కమిషనర్‌కు రూ.50 వేల జరిమానా విధిస్తూ సదరు మొత్తాన్ని సీజే సహాయ నిధికి జమ చేసి ఆ రశీదును సమర్పించిన తర్వాతే వారి కౌంటర్లను అధికారికంగా స్వీకరించాలని రిజిస్ట్రీకి కఠిన ఆదేశాలు జారీ చేశారు.

# జిల్లా మంత్రులు ఇద్దరు అసమర్థులే



**నల్గొండ :** జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు అసమర్థులేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. జిల్లాకు సీఎం ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇవ్వలేదని, నిధుల సాధనలోనూ జిల్లా మంత్రులు విఫలం చెందారని దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ప్రత్యేక ఓటర్ జాబితా పరిశీలన , పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదుపై నియోజకవర్గ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో బీఆర్ఎస్ బూత్ ఏజెంట్లు ప్రతి రోజు బీఎల్‌వోతో పాటే ఇల్లులు తిరుగుతూ అన్ని పరిశీలించాలని సూచించారు. అందరి ఓట్లు కాపాడేలా పకడ్బందీగా పని చేయాలని, అనుమానం వస్తే వెంటనే ఆర్డీవోకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేయాలని సూచించారు. ఈ నెల 17న పెద్ద స్కామ్ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నల్గొండకు వస్తున్నాడని తెలిపారు. హ్యాంరోడ్లు అన్ని వట్టివేనని, కమిషన్ల కోసమే హంగామా సృష్టిస్తున్నారని విమర్శించారు. కోతల వెంకట్ రెడ్డి ప్రజలను మోసం చేసేందుకు డ్రామాలు అడుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ నల్గొండకు వచ్చిన ప్రతిసారి నిధులిచ్చి అభివృద్ధి చేశారని , మెడికల్ కాలేజీలు, భగీరథ పథకం, రూ.1300 కోట్లతో నల్గొండ పట్టణం అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. యితే ఇద్దరు మంత్రులు స్కామ్ లు, మిల్లర్ల వద్ద మూడుపులు తీసుకుంటూ చేస్తూ ఆరోపించారు. పోయేలా ఉన్న మంత్రి పదవిని కాపాడుకునేందుకు కోమటిరెడ్డి రేవంత్‌ను కాకా పెట్టేందుకు సభ పెడుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. తన తమ్ముడికి పదవి వచ్చి తన పదవి పోయేలా ఉందని, అందుకే హడావుడి చేస్తూ షో పుటప్ చేస్తున్నారని విమర్శించారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్‌లో ముసలం సీఎం సమావేశంతో బయటపడిన అసంతృప్తి

**శేరిలింగంపల్లి జోన్ , జూన్ 12:**
శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విబేధాలు రోజురోజుకు ముదురుతున్నట్లు కనిపి స్తోంది. ఇటీవల ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశం అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తల మధ్య అసంతృప్తి బహిర్గ తమైందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు సరైన గుర్తింపు దక్కడం లేదని, ఎన్నికల సమ యంలో పార్టీ అభ్యర్థి విజయానికి శ్రమించిన వారిని పక్కనబెట్టి, గతంలో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి పరోక్షంగా కారణమైన వ్యక్తులకు ప్రాధాన్యం పెరుగుతోందని కొందరు నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ప్రత్యేకంగా ఇటీవల జరిగిన ముఖ్యమంత్రి సమావేశంలో కాంగ్రెస్‌కు సుదీర్ఘకాలంగా సేవలందించిన పలువురు నాయకులకు తగిన ప్రాధాన్యం లభించలేదని, అయితే ఇతర పార్టీల నుంచి ఇటీవల చేరిన వారికి అధిక ప్రాధాన్యం దక్కిందనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో



వ్యక్తమవుతోంది. దీంతో అసలు కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి పెరిగినట్లు తెలుస్తోంది. ఇక శేరిలింగంపల్లి రాజకీయ సమీకరణల్లో ఇటీవల చోటుచేసుకున్న మార్పులు కూడా చర్చనీయాంశంగా మారాయి. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యే, పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరడం తెలిసిందే. అయితే రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అవకాశం ఎవరికి దక్కుతుందనే అంశంపై ఇప్పటికే అంత ర్గత మొదలైందనే ప్రచారం జరుగుతోంది.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ సూపర్ గిఫ్ట్


**హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతమైన 12 ఏళ్ల పాలనా స్ఫూర్తిని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో స్వచ్ఛ పాఠశాల అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తన నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పరిశుభ్రంగా ఉండేలా శుభ్రతా చర్యలు చేపట్టారు. ఈ పిలుపులో భాగంగా ఇవాళ ఉదయం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కేంద్రమంత్రి చేరుకున్నారు. అక్కడ ఆయన స్వయంగా చీపురు పట్టి తరగతి గదులను ఊడ్చారు. ఆపై వాటర్ పైపు చేతబట్టి బెంచీలు, టేబుళ్ల కింద ఉన్న దుమ్ము, ధూళిని కడిగిపారేశారు. క్లాస్ రూమ్‌లోని మూలమూల కు వెళ్లి మగ్గు, బకెట్ సహాయంతో క్లీన్ చేసి గదులను అద్దంలా మెరిపించారు. మంత్రి స్వయంగా బడిని శుభ్రం చేయడం చూసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆశ్చర్యపోయారు. బండి సంజయ్ ఇచ్చిన



పిలుపుతో నియోజ కవర్గవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు తమ సొంత ఖర్చులతో చీపుర్లు, బకెట్లు కొనుగోలు చేసి ప్రభుత్వ స్కూళ్లను శుభ్రం చేసే మహా యజ్ఞంలో భాగస్వాములయ్యారు. దీనికోసం ముందురోజే నియోజకవర్గంలో టిఫిన్ బైఠక్ నిర్వహించి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ వాతావరణాన్ని చూడకూడదన్నారు. దేశవ్యాప్తంగా మోదీ 12 ఏళ్ల పాలనపై ఉత్సవాలు జరుగుతున్నాయని చెప్పారు. కానీ కరీంనగర్‌లో వినూత్నంగా మన పిల్లలు చదువుకునే బడులను బాగు చేసుకోవా లని సంకల్పించామన్నారు. ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమానికి టీచర్లు, విద్యార్థులు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా సహకరిస్తున్నారన్నా రు. కేవలం శుభ్రం చేయడమే కాదు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి ఎల్లుండి నుంచి గ్రామాలు, మండలాల్లో భారీ ర్యాలీలు నిర్వహించబోతున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారుటో డ్రైవర్‌-తో బండి సంజయ్ స్పెషల్ ముచ్చట్లుప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతి కోసం మరిన్ని విప్లవాత్మక నిర్ణయా లు తీసుకోబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఈసారి కూడా ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా.. టెన్త్ విద్యార్థులందరి విద్యాభారాన్ని తగ్గించేందుకు, తన కేంద్ర మంత్రి వేతనం నుంచి వారి పదో తరగతి బోర్డు పరీక్ష ఫీజులను పూర్తిగా తానే చెల్లిస్తానని బండి సంజయ్ ప్రకటన చేశారు. త్వరలోనే నియోజకవర్గంలోని స్కూళ్ల సమస్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, కేంద్ర నిధుల ద్వారా వాటి ఎచర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

# ‘ఫీజు రీయింబర్స్‌మెంట్’ కొత్త జీవోలు సరే ఆలస్యమైతే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్న ప్రైవేటు కళాశాలలు

**హైదరాబాద్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై ప్రభుత్వం కొ త్త నిబంధనలు తీసుకొచ్చింది. ఇకపై నేరుగా విద్యార్థుల అకౌంట్‌కే ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని వేయనున్నట్టు స్పష్టం చేసింది. విద్యా ర్థి దరఖాస్తు చేసుకున్న తేదీకి అనుగుణంగా ఎప్పటిలోపు నిధులు విడుదల చేస్తారన్న అం శంపైనా నిర్ణీత షెడ్యూల్‌ని సైతం విడుదల చేసింది. ఇకపై ఫీజు రీయింబర్స్‌మెంట్ విష యంలో ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్ట మైన విధానాలు అవలంబిస్తున్నట్టు పేర్కొం ది. పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించటమే లక్ష్యంగా సర్కారు తీసుకువచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై గత కొంతకా లంగా అటు విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశా లల యాజమాన్యాల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రభుత్వం కొత్త జీఓలతో చెక్ పెట్టింది. విద్యార్థులు, కళాశాలల యాజమా న్యాలకు కాస్త ఊరట కలిగిస్తూ జీఓ నెం 8, జీఎం నెం 9 తీసుకొచ్చింది. వీటి ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో కొత్త విధానం అమలు చేయనున్నట్టు ప్రకటించింది. మరి ఇవి ఏ మేరకు మేలు




చేస్తాయి ఫీజు రీయింబర్స్‌మెం ట్‌పై ఇంత పెద్ద చర్చ జరగటానికి ఉన్న కారణాలేమిటి అనే అంశాలను తెలుసుకుం దాం. యజమాన్యాలకు ఊరటనిచ్చిన ప్రభుత్వ జీవో : అందరికీ నాణ్యమైన, సమాన విద్యా అవకాశాలు ఉండాలన్న లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సమయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టారు. నాటి నుంచి రాష్ట్ర విభజన తర్వాత కూడా తెలంగాణ ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగిస్తోంది. గత ఐదేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కావటం లేదంటూ పలుమార్లు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఆందోళన బాట పట్టాయి. ఇప్పటికే సుమారు రూ.8600 కోట్ల మెంట్‌బకాయిలు ఉన్నాయని ఇక 2026–27 విద్యా సంవత్సరానికి జీరో ఫీజుతో విద్యార్థులు కళాశాలలకు వస్తే తాము తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందంటూ కోర్టు మెట్లెక్కాయి. దీంతో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న పరిస్థితి. ఈ ఏడాది ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యే నాటికి ఈ అంశంపై స్పష్టత వస్తుందా అనే అంశం సర్వత్రా చర్చనీయమైంది. ఒక వేళ ప్రభుత్వం పట్టు వీడకపోతే జీఓ నెంబర్ 7ని కొనసాగిస్తే ఏంటి పరిస్థితి అని విద్యార్థులు ఆందోళన చెందారు. కోర్టు నెల 24న ఇదే అంశంపై హియరింగ్ ఉండటంతో కోర్టు ఏం చెబుతుందని కళాశాలలు ఆందోళన చెందాయి. అయితే ఈ సమస్యకు చెక్ పెడుతూ ప్రభుత్వం కొత్త జీవోలను తీసుకొచ్చింది. జీఓ నెంబర్ 8, 9లను విడుదల చేసింది. ఫీజు రీయింబర్ంట్ నేరుగా విద్యార్థి ఖాతా : ఎంతో కాలంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించిన ఫీజుల విడుదల అంశంపై ప్రభుత్వం కొత్త జీవోల ద్వారా స్పష్టత ఇచ్చింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కష్టాలకు చెక్ పెడుతూ ఇకపై ఏడాదికి మూడు సార్లు నిధులను విడుదల చేసేలా షెడ్యూల్?ని విడుదల చేసింది. విద్యార్థి అడ్మిషన్లు తీసుకున్న సమయం ఆధారంగా ఏ విద్యార్థికి ఎప్పుడు ఫీజు అందుతుందో స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు ఇప్పటి వరకు కళాశాలల అకౌంట్లో వేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బును ఇకపై నేరుగా డీబీటీ విధానంలో విద్యార్థి ఖాతాలోనే వేయనుం ది. 2026 – 27 విద్యా సంవత్సరం నుంచే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులందరికీ ఈ రూల్స్ వర్తించనున్నాయి.

# హైదరాబాద్‌లో కలకలం.. అక్రమంగా చొరబడ్డ ఏడుగురు బంగ్లాదేశీయులు అరెస్ట్

**హైదరాబాద్:** అక్రమంగా దేశంలోకి చొరబడిన ఏడుగురు బంగ్లాదేశ్ పౌరులను తెలంగాణ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజులరామారం హెచ్ఏఎల్ ప్రాంతంలో ఓ ఇంట్లో అద్దెకు ఉన్న వీరు.. అక్రమంగా నివసిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో జీడిమెట్ల స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ తన బృందంతో కలిసి అక్కడకు చేరుకుని సోదాలు నిర్వహించడంతో... ఏడుగురు విదేశీయులు అక్కడ ఉన్నట్లు తేలింది. వారిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించగా.. వారి దగ్గర ఎలాంటి పాస్‌పోర్టులు, వీసాలు ,ఇతర అధికారిక పత్రాలు లేవని వెల్లడయ్యింది. వీరంతా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించి వివిధ ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో బయటపడినట్టు పోలీసులు వివరించారు. అక్రమ చొరబాటుదారులను మెదక్ జిల్లా జోగిపేటలోని డిపోర్టేషన్ సెంటర్‌కు పోలీసులు తరలించారు. అక్కడ నుంచి బంగ్లాదేశ్‌కు పంపే ఏర్పాట్లు చేస్తున్నారు. అదుపులోకి తీసుకున్నవారిలో నలుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ఈ




ఆపరేషన్‌లో ఎస్‌వోటీ కూకట్‌పల్లి జోన్ పోలీసులు పాల్గొన్నారు. గతంలోనూ అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులను అదుపులోకి తీసుకున్న సంఘటనలు ఉన్నాయి. గతేడాది ఆగస్టులో 20 మంది బంగ్లాదేశ్ పౌరులను పట్టుకుని సరిహద్దుల్లోని బీఎస్ఎఫ్ బలగాలకు తెలంగాణ పోలీసులు అప్పగించారు. అంతకు ముందు ఏప్రిల్‌లోనూ అక్రమంగా ప్రవేశించే బంగ్లాదేశీయులకు బర్త్ సర్టిఫికెట్ జారీ కేసులో ఆరుగుర్ని పోలీసులు అరెస్టు చేశారు. ఢాకా నుంచి అక్రమంగా కోల్‌కతా మీదుగా హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడ్డ బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ హసిబుల్ కేసు విచారణలో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇద్దరు బంగ్లాదేశ్ పౌరులు సహా ఏడుగుర్ని అరెస్ట్ చేశారు.

# ప్రజలకు తాగునీటిని అందించడంలో కాంగ్రెస్ విఫలం

**అమీర్‌పేట :** బీఆర్ఎస్ మాజీ మంత్రి , సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్)నివారం అమీర్‌పేట డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యల గోడును విన్నవించుకున్నారు. తమకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వంలో ఏనాడు




త్రాగునీటి ఇబ్బందులు ఏర్పడలేదని పేర్కొన్నారు. ప్రజల నిత్య అవసరాలను తీర్చుకోవడానికి నీరు తప్పనిసరని అలాంటిది నెలన్నర రోజులుగా డివిజన్ వాసులు తాగునీటి కోసం తంటాలు పడుతున్నారని వెల్లడించారు. ప్రజల నల్లాలకు సరఫరా చేయడానికి లేని నీరు ట్యాంకర్ల ద్వారా చేసేందుకు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. హైదరాబాద్ నగర ప్రజలకు నీరు సరఫరా చేయలేమని ముఖ్యమంత్రి ప్రకటించి తమ అసమర్థతను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

# పదవీ విరమణ వయసు 65 ఏళ్లకు పెంపు.

**హైదరాబాద్ :** ఉద్యోగుల, అధ్యాపకుల పదవీ విరమణ వయసు పెంపుదల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. రిటైర్మెంట్ వయసును నిర్ణయించడం లేదా పెంచడం అనేది పూర్తిగా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, చట్ట పరిధిని దాటి ఇందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని హైకోర్టు స్పష్టం చేసింది. ఉన్నత విద్యామండలి పరిధిలోని యూనివర్సిటీల ప్రొఫెసర్లకు పదవీ విరమణ వయసును 60 నుంచి 65 ఏళ్లకు పెంచుతూ గతేడాది ప్రభుత్వం జారీ చేసిన జీవో 3ని తమకూ వర్తింపజేయాలంటూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. వ్యవసాయ, వెటర్నరీ, హార్టికల్చర్



యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు వేర్వేరుగా దాఖలు చేసిన 13 పిటిషన్లపై జస్టిస్ కె.శరత్ విచారణ జరిపి ఈ తుది తీర్పును ఇచ్చారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయ వాదులు కోర్టులో వాదనలు వినిపిస్తూ.. రాష్ట్రంలో మొత్తం 17 యూని వర్సిటీలు ఉండగా.. కేవలం ఈ మూడు యూని వర్సిటీలను వ్యవసాయ, వెటర్నరీ, హార్టిక ల్చర్ మినహాయించి మిగిలిన అన్ని వర్సిటీల్లో పదవీ విరమణ వయసును 65 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కోర్టుకు వివరించారు. ఒకే రకమైన విద్యాసంస్థలు, విధులు నిర్వహిస్తున్న తమ పట్ల వివక్ష చూపడం రాజ్యాంగ విరుద్ధమని వాదించారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ఉన్నత విద్యామండలి పరిధిలోని వర్సిటీలకు మాత్రమే జీవో 3 వర్తిస్తుందని స్పష్టం చేశారు. వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖల పరిపాలనా నియంత్రణలో నడిచే ఈ మూడు ప్రత్యేక వర్సిటీలకు ఆ జీవో వర్తించదని వీటికి ప్రత్యేక నియామక, సేవా నిబంధనలు ఉంటాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరుపక్షాల సుదీర్ఘ వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ కె.శరత్.. ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించారు. పదవీ విరమణ వయసు పెంపు విషయంలో కోర్టులు కొత్తగా చట్టాలు చేయలేవని ఈ విషయంలో ప్రభుత్వాలదే తుది నిర్ణయమని సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో ఇప్పటికే స్పష్టం చేసిందని గుర్తుచేశారు. ప్రభుత్వ నిర్ణయాలు పూర్తిగా ఏకపక్షంగా, రాజ్యాంగంలోని అధికరణ 14కు స్పష్టమైన విరుద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే న్యాయస్థానాల ఉంటుందని పేర్కొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..